RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 117 | పేజీలు : 4 | శుక్రవారం 30 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



నిజాయతీపరుడైన అధికారిని కోల్పోయాం.. బాలసుబ్రహ్మణ్యం మృతిపై చంద్రబాబు, లోకేశ్ దిగ్భ్రాంతి


ఏపీలో పింఛన్ల పంపిణీకి ఎన్నికల సంఘం అనుమతి.. కానీ షరతులు వర్తిస్తాయి



- స్థానిక ఎన్నికల వేళ పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతి
- ప్రస్తుతం ఉన్న లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లు ఇవ్వాలని స్పష్టీకరణ
- కొత్త పేర్లను చేర్చడం, పింఛను మొత్తాన్ని మార్చడంపై నిషేధం

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. అయితే, ఈ ప్రక్రియకు సంబంధించి కొన్ని కఠినమైన షరతులను విధించింది. ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు మాత్రమే వాటిని పంపిణీ చేయాలని - మిగతా 3లో



అండమాన్ సముద్రంలో అల్పపీడనం

- ఏపీ తీరం వైపు పయనం!
- దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం
- అదే ప్రాంతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- రానున్న 24 గంటల్లో సుస్పష్ట అల్పపీడనంగా మారే ఛాన్స్
- పశ్చిమ వాయువ్య దిశగా కదులుతున్న వ్యవస్థ

యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు



- అర్నబ్ తుపాను: చివరి బాధితుడికి సాయం అందేవరకు విశ్రమించేది లేదు: సీఎం చంద్రబాబు
- అర్నబ్ తుపానుతో ఏపీ అతలాకుతలం
- యుద్ధప్రాతిపదికన విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణ పనులు
- దాదాపు 3.5 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు నష్టం
- భారీ వర్షాలతో రాష్ట్రంలోని జలాశయాలు, భూగర్భ జలమట్టాలకు గణనీయమైన ప్రయోజనం
- క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా మాట్లాడుతూ పనులను వేగవంతం చేస్తున్న ముఖ్యమంత్రి

అమరావతి

అర్నబ్ తుపాను సృష్టించిన విలయం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. “తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చివరి వ్యక్తికి సహాయం అందేంత వరకు, ప్రతి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నేను విశ్రమించను” అని ఆయన స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఇదే సంకల్పంతో పనిచేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత నాలుగు రోజులుగా టెలీకాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు, క్షేత్ర స్థాయి పర్యటనలతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇవాళ పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు ప్రాంతంలో రెండో రోజు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లే ముందు కూడా ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణలో సాధించిన - మిగతా 3లో


బ్యాంకులను కాంగ్రెస్ సొంత సంస్థల్లా వాడుకుంది



- ఐడీబీఐ వాటాల విక్రయంపై రాహుల్‌కు నిర్మలా కౌంటర్
- ఐడీబీఐ వాటాల విక్రయాన్ని సమర్థించిన నిర్మలా సీతారామన్
- కాంగ్రెస్ హయాంలో రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపణ
- మొండి బకాయిలపై గత ప్రభుత్వాలను విమర్శించిన మంత్రి
- రూ.25 వేల కోట్లకు పైగా మూలధన సాయం చేశామని వెల్లడి
- విక్రయ ప్రక్రియలో నిబంధనలు పాటించామని స్పష్టీకరణ


మియాపూర్ భూములు కొల్లగొట్టేందుకు కేసీఆర్, బంధువుల యత్నం

- మియాపూర్‌లోని 550 ఎకరాలు ప్రభుత్వానివే
- ఆ భూమిని కాపాడేందుకు గతంలో కేసీఆర్ సర్కార్ ప్రయత్నం చేయలేదు
- మియాపూర్ భూములను కొట్టేసేందుకు గోల్డ్‌స్టోన్ ప్రసాదరావు యత్నించారు



పనిలేక తిరుగుతున్నానా? రేవంత్ సర్కార్‌ను కూల్చేదాకా ఆగను

- జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఈటల పాదయాత్ర
- ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని హెచ్చరిక
- నిధులు తేలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్
- డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని డిమాండ్
- డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆవేదన



హైదరాబాద్

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్తంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేంతవరకే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని ఆయన హెచ్చరించారు. పనిలేక తిరుగుతున్నానంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై ఈటల ఘాటుగా స్పందించారు. “డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం నేను పాదయాత్ర చేస్తుంటే, ఈటల రాజేందర్‌కు - మిగతా 3లో

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా

- ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి
- సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం
- తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువు
- తెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటు



హైదరాబాద్

రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలంగాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది. వాస్తవానికి పాత షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నవంబర్ 9న, ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో సీఈవోల అభ్యర్థన మేరకు ఈసీ గడువును పొడిగించింది. సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈసీ తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అదేవిధంగా మార్పు చేసిన షెడ్యూల్ గురించి రాజకీయ పార్టీలకు కూడా రాతపూర్వకంగా సమాచారం అందించాలని సూచించింది. - మిగతా 3లో



భాగ్యనగరానికి తాగునీటి గండం

- హైదరాబాద్‌కు జనవరి నుంచి 8 నెలల పాటు భారీ నీటి కష్టాలు: జలమండలి ఎండీ వార్నింగ్
- మంజీరా, సింగూరు ప్రాజెక్టుల నుంచి 100 MGD నీటి కొరత అంచనా
- హైదరాబాద్‌లో 7 నియోజకవర్గాలపై నీటి సంక్షోభ ప్రభావం

రూ.16 లక్షల లోన్ ఆశ చూపి మోసం

- రూ.1.90 లక్షలు కట్టించుకుని ఎస్కేప్.. చివరికి!
- తక్కువ వడ్డీకి ఓవర్‌డ్రాఫ్ట్ ఇస్తామని చెప్పి వ్యాపారికి టోకరా
- ఆఫర్ కోసం ఇన్సూరెన్స్ పాలసీ కొనాలని నమ్మించిన కాల్స్
- రూ.1.90 లక్షల ప్రీమియం కట్టించుకుని స్పందించని మోసగాళ్లు
- ఐఆర్‌డీఏఐ పోర్టల్‌లో ఫిర్యాదు చేసి డబ్బు తిరిగి పొందిన బాధితుడు
- ఇలాంటి ఆఫర్లను నేరుగా బ్యాంకులో నిర్ధారించుకోవాలని సూచన



శుక్రవారం 30 అక్టోబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

మాట చెప్పాం.. చేస్తున్నాం.. చేస్తాం కూడా..!!

.....కూటమి గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

.....ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్న పరిటాల సునీత, చైతన్య కిషోర్

.....ఆర్నబ్ తుఫాన్ ముప్పుపై ప్రభుత్వం ముందే అప్రమత్తమైందన్న సునీత, చైతన్య కిషోర్



అనంతపురం అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం.

ఎన్నికల ముందు హామీలు ఇచ్చాం.. చెప్పిన మాట ప్రకారం చేస్తున్నాం.. భవిష్యత్ లో చేస్తూనే ఉంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చైతన్య కిషోర్ అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో మేయర్, ఛైర్‌పర్సన్ మరియు జడ్పీటీసీ, ఎంపీటీసీలను గెలిపించాలని వారు కోరారు. అభ్యర్థుల - మిగతా3లో

కోటలో.... పసుపు కండువా రెపరెప..!!



.....కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి.

.....సైకిల్ తొక్కుతూ భారీ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సవితమ్మ

....పెనుకొండలో హోరెత్తిన ఎన్నికల ప్రచారం.. ఘనంగా ముగిసిన ప్రచార పర్వం



పెనుకొండ అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం.

కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెనుకొండ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కూటమి అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సర్కిల్, ట్యాంక్ సర్కిల్, శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ మీదుగా తెలుగుతల్లి సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ స్వయంగా సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పట్టణంలో ఎన్నికల ప్రచారం హోరెత్తింది.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. పెనుకొండ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలంటే కూటమి చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర మూర్తితో పాటు 23 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను - మిగతా3లో





గొడ్డలి పార్టీ .... క్రైమ్‌కు కేరాఫ్ అడ్రస్..!!

.....బాబును విమర్శించే అర్హత జగన్ లేదు.

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

అన్నదాత సుఖీభవకు, పెన్షన్లకు ఒకేరోజు రూ.5,825 కోట్లు అందజేత.

.....సంక్షేమానికి, అభివృద్ధికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్.

రౌడీయిజానికి, గుండాయిజానికి కేరాఫ్ అడ్రాస్ గొడ్డలి పార్టీ.

.....ప్రకృత్తి విపత్తుల నిర్వహణ చంద్రబాబుకే చెల్లు.

ప్రజలు వరదల్లో మునిపోతుంటే..సినిమాలు చూస్తూ ఎంజాయ్ చేసిన జగన్.

ట్రిపుల్ సర్కార్ తో స్థానిన సంస్థల్లో అభివృద్ధి.

కూటమి అభ్యర్థులకే పట్టం కట్టాలి : మంత్రి సవిత పిలుపు

పల్లె జనం కోసం.... పల్లె బాటలో కలెక్టర్..!!



....పింఛన్ల పంపిణీ, తాగునీరు మరియు వ్యవసాయ పరిస్థితుల సమీక్ష

గ్రామీణ ప్రాంతాల్లో.....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 30: సీమ వార్త సాయంత్రం.

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శుక్రవారం రోజున సి.కె. పల్లి మండలం, అమిదాల కుంట,ఓబుళం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో జరుగుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరియు ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అమిదాలకుంట గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ గారు తనిఖీ చేశారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి - మిగతా3లో

మీ ఆశీస్సులు ఉంటే... పల్లె"ల్లో డెవలప్మెంట్ డబుల్..!!

....ప్రజల భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి.

పుట్టపర్తిలో భారీ ర్యాలీ లో...ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.

పుట్టపర్తి: అక్టోబర్ 30 సిమ వార్త సాయంత్రం.

పుట్టపర్తి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రజలు సహకరించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ముగింపు ర్యాలీకి ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తల నుంచి అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో పుట్టపర్తి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

గత ఐదేళ్లలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది : 2019 నుంచి 2024 వరకు వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం అనేక రంగాల్లో వెనుకబడిందని, అవినీతి, అక్రమాలు, ఆర్థిక విధ్వంసంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. లిక్కర్ స్కామ్, రుషికొండ ప్యాలెస్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు. రాష్ట్రంలో మార్పు కోరుకున్న ప్రజలు నారా చంద్రబాబు - మిగతా3లో



సీమ వార్త సాయంకాలం

శుక్రవారం 30
అక్టోబర్ 2026

గొడ్డలి పార్టీ .... క్రైమ్ కు కేరాఫ్ అడ్రస్..!!

పెనుకొండ అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం.

ప్రకృతి విపత్తుల సమయంలో రేయింబవళ్లు కష్టించి పనిచేసే సీఎం చంద్రబాబును ప్రజలు వరదల్లో మునిగిపోతుంటే ఐ మ్యాక్స్ థియేటర్ లో కూర్చొని ఎంజాయ్ చేసే జగన్ కు విమర్శించే అర్హత లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. సంక్షేమానికి, అభివృద్ధికి సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడరయితే, గుండాయిజానికి, రౌడీ యిజానికి కేరాఫ్ అడ్రాస్ గొడ్డలి పార్టీని విమర్శించారు. ట్రిపుల్ సర్కార్ తో స్థానిక సంస్థలు మరింత అభివృద్ధి చెందుతాయని, మున్సిపల్ ఓటర్లు తమ రెండు ఓట్లను కూటమి అభ్యర్థులకు వేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ నిధులను, పెన్షన్ల కోసం ఒక్కరోజే రూ.5,825 కోట్లను లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం అందజేసిందన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ ఈ ఏడాది రెండో విడత అన్నదాత – పీఎం కిసాన్ నిధులను అందజేస్తున్నామన్నారు. రెండో విడతగా రూ.7 వేల చొప్పున్న రైతుల ఖాతాల్లో రూ.3,125.47 కోట్లను జమ చేశామన్నారు. ఇప్పటికే మొదటి విడతగా ఈ ఏడాది జూన్ లో రూ.7 వేల చొప్పున అన్నదాత బ్యాంకు ఖాతాల్లో వేశామన్నారు. తమది రైతు పక్షపాతి ప్రభుత్వమన్నారు.

చంద్రబాబును విమర్శించే అర్హత జగన్ కు లేదు

తుఫాన్లు, వరదలు ముంచెత్తినప్పుడు ప్రజలను పట్టించుకోకుండా ఐ మ్యాక్స్ థియేటర్ ఎంజాయ్ చేసిన చరిత్ర జగన్ ది అని మంత్రి సవిత మండిపడ్డారు. ఆయన సీఎంగా ఉన్న సమయంలో హైపై సినిమా సెట్టింగ్ మాదిరిగా భారా వేదిక నిర్మించి అక్కడి నుంచి నీటి మునిగిన పంట భూములను పరిశీలించారన్నారు. అన్నమయ్య డ్యామ్ కొట్టికపోయిన సమయంలో 42 మంది మృత్యువాత పడ్డారని, వారిని కూడా పరామర్శించిన పాపాన పోలేదని మండిపడ్డారు. తుఫాన్లు, వరదల సమయంలో ప్రజలు, బాధితుల గురించి పరితపించే వ్యక్తి సీఎం చంద్రబాబునాయుడన్నారు. గతంలో విజయవాడలో వరదలు వచ్చినప్పుడు అక్కడి కలెక్టరేట్ లో రాత్రి పగలు ఉండి...సహాయక చర్యలను పర్యవేక్షించారన్నారు. ఆర్నాబ్ తుఫాన్ రాకముందు నుంచే అధికారులను అప్రమత్తం చేసి, నష్టం తగ్గేలా కృషి చేశారన్నారు. ఇప్పటికే ఆర్నాబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం చంద్రబాబు... బాధితులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. వరదలు, తుఫాన్ లో సహాయక కార్యక్రమాల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదన్నారు. మోకాల్లోతు బురదలో, నీటిలో దిగి... రైతన్నకు అండగా నిలిచే చంద్రబాబును విమర్శించే అర్హత కూడా జగన్ కు లేదని మంత్రి సవిత మండిపడ్డారు.

ట్రిపుల్ సర్కార్ తోనే అభివృద్ధి

బుల్ ఇంజన్ సర్కార్ తో గతంలో రాష్ట్రంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరుగుతోందని మంత్రి సవిత తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే..రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటవుతుందన్నారు. దీనివల్ల స్థానిక సంస్థల్లో మరింత అభివృద్ధి చేపట్టడానికి వీలుకలుగుతుందన్నారు. రాష్ట్రంలో మున్సిపాల్టీ ప్రజలంతా అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు తమకు ఉండే రెండు ఓట్లను కూటమి అభ్యర్థులకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. పెనుకొండలో టీడీపీ అభ్యర్థి త్రివేంద్ర నాయుడును, కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి సవిత కోరారు.

కోటలో....పసుపు కండువా రెపరెప..!!



-మొదటిపేజీ తరువాయి

కోరారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెనుకొండ మున్సిపాలిటీలో కూటమికి కౌన్సిల్‌లో తగిన బలం లేకపోయినప్పటికీ, వైసీపీ కౌన్సిలర్లు పలు అడ్డంకులు సృష్టించినప్పటికీ ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో పెనుకొండ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయడానికి కూటమి అభ్యర్థుల విజయం ఎంతో కీలకమని పేర్కొన్నారు.పట్టణ ప్రజల ఆశీస్సులతో కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర మూర్తి, 23 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మీ ఆశీస్సులు ఉంటే... పల్లె"ల్లో డెవలప్మెంట్ డబుల్..!!

-మొదటిపేజీ తరువాయి



నాయుడు నాయకత్వంపై నమ్మకంతో కూటమికి అఖండ విజయాన్ని అందించారని తెలిపారు. సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రూ.4,000, రూ.6,000, రూ.15,000 వరకు పింఛన్లు అందించడం, తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20,000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని వివరించారు.

చంద్రబాబు నాయకత్వంలో ఏపీకి పెట్టుబడుల వెల్లువ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, దేశవ్యాప్తంగా వస్తున్న అభివృద్ధి పెట్టుబడుల్లో 28 శాతం రాష్ట్రానికి రావడం ఆయన నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం రూపురేఖలు మార్చనున్న భారీ ప్రాజెక్టులు: పుట్టపర్తి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పలు కీలక ప్రాజెక్టులను తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. డిఫెన్స్, స్పేస్ హబ్ : దేశ రక్షణ రంగానికి అవసరమైన యుద్ధ విమానాల తయారీ కేంద్రం, ణ=ణూ ూవీజూూ ప్రాజెక్టు పుట్టపర్తి ప్రాంతానికి రావడం గర్వకారణమని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పుట్టపర్తి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలకు ఉపాధి -- మహాజన్ ఇండస్ట్రీస్: పుట్టపర్తి మండలంలోని పెడబల్లి సమీపంలో 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న మహాజన్ ఇండస్ట్రీస్ జీన్స్ తయారీ యూనిట్ ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.. రిలయన్స్ సోలార్ ప్రాజెక్టు: సుమారు రూ.51,300 కోట్ల పెట్టుబడితో, 31,750 ఎకరాల విస్తీర్ణంలో 6,600 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు కానున్న రిలయన్స్ సోలార్ ప్రాజెక్టు పుట్టపర్తి అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 4,500 మందికి ప్రత్యక్షంగా, మరో 2,000 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉపాధి, వ్యాపారులకు అవకాశాలు పెరిగి పుట్టపర్తి ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

ప్రజల ఓటే పుట్టపర్తి భవిష్యత్తుకు పునాది:

మన పిల్లల భవిష్యత్తు బాగుండాలన్నా, మన పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మహాభారతంలో అర్జునుడికి పక్షి కన్ను మాత్రమే కనిపించినట్లుగా, పోలింగ్ బూత్‌లో ఓటు వేసే సమయంలో ప్రజల దృష్టి కూటమి అభ్యర్థుల గుర్తులపైనే ఉండాలని పిలుపునిచ్చారు.

28 వార్డుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి

నవంబర్ 1వ తేదీన జరగనున్న పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 28 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థులకు కేటాయించిన సైకిల్, గ్లాస్, కమలం గుర్తులపై ఓటు వేసి విజయాన్ని అందించాలని కోరారు. జనసేన పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ మేకల ఈశ్వర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించి పుట్టపర్తి పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రజలను అభ్యర్థించారు. చివరిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనకు, తన కుటుంబానికి పుట్టపర్తి ప్రజలు అందించిన ఆదరణ, అభిమానాన్ని ఎన్నటికీ మరువలేనని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులతో పుట్టపర్తిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపడమే తన లక్ష్యమని భారీ బహిరంగ సభలో స్పష్టం చేశారు.

కూటమి నేతల ఆధ్వర్యంలో...

బూదిలిలో ఇంటింటి ప్రచారం.

టిడిపి ఎంపిటిసి అభ్యర్థి శ్రావణి ప్రచారంలో స్థానిక ఎన్నికల పరిశీలకులు నాగే నాయక్.
పాల్గొన్న ఎంపీపీ అభ్యర్థి జీనం నరేష్.





గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం. కూటమి నాయకుల ఆధ్వర్యంలో బూదిలి గ్రామంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రావణి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల పరిశీలకులు నాగే నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల ఎంపీపీ అభ్యర్థి జీనం నరేష్ ఆ ప్రచారంలో పాలుపంచుకొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని ఓటు కోసం వారి సీటు కోసం ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని ప్రజలకు వివరించారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ మండల జడ్పిటిసి సునేత్ర ఈ ప్రచారంలో పాల్గొని గాజు గ్లాస్ కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాసులు,గంధం బాలాజీ, ఈడిగ రవి, రామచంద్ర, ఈడిగ కుమార్, ఈడిగ మంజునాథ్,

దేశాయ్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో...

"పంకా" నేతల పక్కా ప్రచారం.

బూదిలి వైసీపీ ఎంపీటీసీ నాగజ్యోతి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం.
పాల్గొన్న బూదిలి దేశాయి శ్రీనివాస్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి టీం.





గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలంలోని బూదిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతి గెలుపు కోసం బూదిలి దేశాయ్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధి వీధి తిరుగుతూ ఇంటి ఇంటికి వెళుతూ వైసిపి అభ్యర్థి నాగజ్యోతి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థి తోపాటు దేశాయి శ్రీనివాస్ రెడ్డి దేశాయి రవిశంకర్ రెడ్డి లు ప్రజలను కోరారు. వైసిపి అభ్యర్థి గెలుపుతో గ్రామం మరింత అభివృద్ధి చెందిందని రాజన్న రాజ్యం రావాలంటే క్షేత్రస్థాయి నుంచి పార్టీ పటిష్టం కావాలని అందుకోసం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ రామాంజనేయులు, కార్తీక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గుడిసె వెంకటరాముడు, శివారెడ్డి సోమశేఖర్ రెడ్డి, గంధం సంతోష్ కుమార్, మంజునాథ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె జనం కోసం.... పల్లె బాట లో కలెక్టర్..!!

-మొదటిపేజీ తరువాయి

సకాలంలో పింఛన్ అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఇద్దరు వయోవృద్ధులకు స్వయంగా వృద్ధాప్య పింఛన్లను అందజేశారు.గ్రామంలో త్రాగునీటి ఎద్దడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని గ్రామస్థులను ఆరా తీశారు. శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం ద్వారా ఉచితంగా సరఫరా అవుతున్న నీరు గ్రామంలోని అన్ని గృహాలకు చేరుతోందా లేదా కొన్ని వీధులకే పరిమితమైందా అనే అంశంపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, తాగునీటి సరఫరా తీరుపై వివరాలు సేకరించారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలు, సహాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉలవల విత్తనాల పంపిణీ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందనే అంశంపై అధికారులతో సమీక్షించి, ప్రణాళికాబద్ధంగా విత్తనాలు అందించాలని ఆదేశించారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటల వివరాలను కలెక్టర్ గారు రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము ప్రస్తుతం వేరుశనగ పంటను ప్రధానంగా సాగు చేస్తున్నామని రైతులు కలెక్టర్ కి వివరించారు. ఈ పర్యటనలో జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

కూటమి గెలుపుతోనే.... పల్లెలు "పచ్చ"ని అభివృద్ధి.

.... మల్లాపల్లిలో టిడిపి అభ్యర్థి భారతి గెలుపు కోసం జంట నడిచిన జనం.
..... అభ్యర్థి భర్త పెయ్యాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం.
.... పాల్గొన్న జనసేన జడ్పిటిసి అభ్యర్థి దాసరి సునేత్ర యాదవ్.





గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం. ప్రస్తుతం జరుగుతున్న మండల పరిషత్ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తేనే గ్రామాలు పచ్చని అభివృద్ధి చెందుతాయని మల్లాపల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి భారతి ప్రజలకు సూచించారు.మల్లాపల్లి ఎంపీటీసీ అభ్యర్థి భారతి భర్త వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపల్లి పంచాయతీ కేంద్రంలో శుక్రవారం పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ప్రచారంలో జనసేన పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి దాసరి సునేత్ర, అనిల్ కుమార్ యాదవ్ లు సైతం పాల్గొని గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ ప్రచారంలో స్థానిక పార్టీ నాయకులు మల్లాపల్లి మహమ్మద్,ఫిరోజ్, నరేష్ యాదవ్, గంగిరెడ్డి, గంగిరెడ్డి యాదవ్,కలగేరి గంగిరెడ్డి, వెంకటరెడ్డి, నాగరాజు యాదవ్, లక్ష్మీనరసప్ప యాదవ్, మాజీ సర్పంచు అమ్మిభాయ్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంచుతూ ఎంపీటీసీ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు, జడ్పిటిసి అభ్యర్థికి గాజు గ్లాసుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్లాపల్లి గ్రామంలో స్థానిక ప్రజలు టిడిపి అభ్యర్థి భారతీతోపాటు భర్త వెంకటరెడ్డికి పూలమాలలు ఘనంగా సత్కరిస్తూ వారి మద్దతు తెలుపుతూ అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ఇంటికి ప్రచారంలో దేవాంగం శీను.

... అండగా వెంట నడిచిన పార్టీ శ్రేణులు.

గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణంలోని 2 వ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దేవాంగం శ్రీనివాసులు తన గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా 2 వ ఎంపీటీసీ పరిధిలోని కొలిమి చింతమాను వీధి, ఎండల బండ వీధి, చర్చి ఏరియా వంటి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి శ్రీనివాసులు వెంట పార్టీ నాయకులు గిరిధర్ గౌడ్, కురుబ మల్లికార్జున, షామీర్ భాష, గడ్డం ప్రభాకర, నరసింహులు, మామిడికాయల హరి లు ప్రచారంలో పాల్గొని అభ్యర్థికి అండగా నిలిచారు. కూటమి అభ్యర్థుల గెలుపుతోనే ఇంటింటికి సంక్షేమ ఫలాలు రెట్టింపు అవుతాయని అందుకోసం ఎంపీటీసీ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు, జడ్పిటిసి అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట చెప్పాం.. చేస్తున్నాం.. చేస్తాం కూడా..!!

-మొదటిపేజీ తరువాయి

నాయకత్వ సామర్థ్యాలు, అభివృద్ధి దార్శనికతను వివరించడంతో పాటు ఎన్డీయే ప్రభుత్వ విజయాలను వివరించారు. సూపర్ సిక్స్ హామీలు, మెగా డీఎస్సీ సహా ఇచ్చిన ప్రతి మాటను ఎన్డీయే ప్రభుత్వం నిలబెట్టుకుందని.. రాబోయే రోజుల్లోనూ నిరంతర సంక్షేమం, అభివృద్ధికి కూటమి పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నిరంతర అభివృద్ధి, సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలంటే సుస్థిరమైన ప్రభుత్వం ఎంతైనా అవసరమని ఓటర్లకు సూచించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, ప్రజాసేవ పట్ల కూటమికి ఉన్న అంకితభావాన్ని వివరిస్తూనే, గత ప్రభుత్వ విధ్వంసకర పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. కూటమిలోని మూడు పార్టీల ద్వారా ప్రజాసేవ పట్ల అంకితభావం, నిజాయితీ ఉన్న యువ, విద్యావంతులైన అభ్యర్థులకు కల్పిస్తున్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అభివృద్ధిని వేగవంతం చేయడానికి, సంక్షేమ పథకాల పంపిణీని మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. ప్రస్తుతం ఎదురైన 'అర్నబ్' తుఫాను ముప్పును ఎదుర్కోవడంలో ప్రభుత్వం చూపిన ముందస్తు సన్నద్ధత, నిరంతర పర్యవేక్షణ మరోసారి స్పష్టంగా కనిపించిందన్నారు. జిల్లా యంత్రాంగాలతో సమన్వయం, మరియు సకాలంలో తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించారు. ప్రజల భద్రత, సహాయక చర్యలకే ప్రభుత్వం పెద్దపీట వేసిన తీరును తెలియజేశారు. సమర్థవంతమైన స్థానిక పాలన, వేగవంతమైన అభివృద్ధి కోసం ఓటర్లందరూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కూటమి నేతలు విజ్ఞప్తి చేశారు.

సీమ వార్త సాయంకాలం

శుక్రవారం 30
అక్టోబర్ 2026

మాది సైకిల్ ప్రయానమే నంటూ ... రాజీవ్ కాలనీ జనం అలివేలమ్మ వెంట పయనం.

ఇంటింటి ప్రచారంలో టిడిపి ఎంపీటీసీ జాల అలివేలమ్మ మద్దతుగా కూటమినేతలు ప్రజలు.

పాల్గొన్న స్థానిక ఎన్నికల పరిశీలకురాలు, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి.



గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం. మేము తెలుగుదేశం పార్టీ అభిమానులమే మాజీ సైకిల్ ప్రయాణమే నందు తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా ప్రచారానికి వచ్చిన జాల అలివేలమ్మకు మద్దతుగా నిలిచారు రాజీవ్ కాలనీ ప్రాంతవాసులు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని రాజీవ్ కాలనీలో శుక్రవారం అభ్యర్థి అలివేలమ్మ భర్త అంగడి శంకర ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ఎన్నికల పరిశీలకులుగా ఉన్న దేవరకొండ ఉమా శంకర్, మేకల జయరాం లు పాల్గొన్నారు. ఈ ప్రచారంలో భాగంగా ఇంటింటికి పార్టీ కరపత్రాలు పంచుతూ బడుగు బలహీన వర్గాలు అన్ని రంగాల్లో రాణించాలన్న మారుమూల ప్రాంతాలు సైతం అభివృద్ధి చెందాలన్న కూటమి నాయకుల గెలుపుతోనే సాధ్యమవుతుందని పరిశీల కురాలు నిర్మల విద్యాధరణి ప్రజలకు సూచించారు. టిడిపి అభ్యర్థి అలివేలమ్మ కు రాజీవ్ కాలనీ ప్రాంతంలో విశేష ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో డీలర్ రమేష్, కసిరెడ్డిపల్లి శంకర, డీలర్ మల్లేష్, డీలర్ త్యాగరాజు, నరసింహులు, కడప రామాంజి, తిప్పరాసు పల్లి రాజా, నిమ్మల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాషాయం గెలుపు... పల్లె ప్రాంత అభివృద్ధికి మలుపు.

రాజీవ్ కాలనీలో ప్రచారం నిర్వహించిన బిజెపి ఎంపీటీసీ అభ్యర్థి మేదర శ్రీనివాసులు.

పాల్గొన్న ఎన్నికల పరిశీలపలు నిమ్మల శ్రీధర్, ఉమర్ ఖాన్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.





గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపుతో క్షేత్రస్థాయిలో పల్లెప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని అందుకోసం కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఎంపీటీసీ అభ్యర్థి మేదర శ్రీనివాసులు ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని రాజీవ్ కాలనీ ప్రాంతంలో నిర్వహిస్తున్న ప్రచారంలో ఆ ప్రాంత ఎన్నికల పరిశీలకులు నిమ్మల శ్రీధర్, ఉమర్ ఖాన్ లు పాలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, నాల్గవ బ్లాకు ఇంచార్జ్ నిమ్మల శ్రీధర్, ఇంచార్జ్ ఉమర్ ఖాన్ , పసుపులేటి శ్రీనివాసులు, సిక్స్ మాన్ కమిటీ గిరిధర్ గౌడ్, అజమతుల్లా , ఉమా శంకర్, వాల్మీకి సోము, మునిస్వామి, శంకర, బిజెపి నాయకులు శంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భజంత్రీ శంకర, ఎస్సీ మోర్చా నరసింహులు, వెంకటాచలం షబ్బీర్, నాగరాజు యాదవ్, నరేష్ రామాంజనమ్మ, లక్ష్మీదేవి ముంతాజ్, పార్వతి బాయ్,శాంతమ్మ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

సైకిల్ గుర్తుకు ఓటేయండి..... అత్యధిక మెజార్టీ గెలిపించండి.

అభివృద్ధి ని చూసి ఓటేయండి.

21వార్డు అభ్యర్థి దారపనేని రామలింగ.



పెనుకొండ అక్టోబర్ 30సీమవార్త సాయంకాలం. సైకిల్ గుర్తు కు ఓటువేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని 21వవార్డు అభ్యర్థి దారపనేని రామలింగ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ 21వ వార్డులో విస్తృత ప్రచారం చేశారు.కార్య కర్తలు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం లో ప్రవేశ పెట్టిన పథకాలు,ము న్సిపాలటీలో మంత్రి సవితమ్మ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనం అన్నారు. మంత్రి సవితమ్మ సహకారం తో రూ.751 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరగాయన్నారు. నన్ను గెలిపిస్తే 21వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. డ్రైనేజీ, రోడ్లు, ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి చారిస్తానన్నారు. మీనమ్మకాన్ని వమ్ము చేయనని, వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తన తపనన్నారు.కావున సైకిల్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించి అభివృద్ధి కి బాటలు వేయాలన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపు కు... గడపగడపకు “గుత్తా”.

సైకిల్ కు గ్లాస్ కు ఓటేద్దాం... అభివృద్ధికి బాటలు వేసుకుందాం.

జిల్లా, మండల పరిషత్ అభ్యర్థుల గెలుపుకై... ఇంటింటి ప్రచారంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.




గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలంలోని కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వానవోలు పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ , ఎంపీటీసీ అభ్యర్థి ఆదినారాయణ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అదేవిధంగా జడ్పీటీసి అభ్యర్థి సునేత్ర యాదవ్ గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మీ అమూల్యమైన సైకిల్ గుర్తుకు మరియు గాజు గ్లాస్ గుర్తుకు మీ ఓటు వేసి వేయించి అఖండ మైజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత నాయుడు, కమలాకర్ రాయల్, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ వనజాక్షి అమర్నాథ్ విస్తృత ప్రచారం



సోమందేపల్లి అక్టోబర్ 30 సీమ వార్త సాయంకాలం 4 వ వార్డు ఎంపీటీసీ వనజాక్షి అమర్నాథ్ శుక్రవారం నేతాజీ నగర్ జే జే ఆర్ నగర్ లో ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని మండల సీనియర్ నాయకులు తెలిపారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పిటిసి జయంతి సిద్ధ లింగప్ప, ఎంపీపీ నీరుగంటి చంద్రశేఖర్ లను 14 మంది ఎంపిటిసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హస్తం ను గెలిపిస్తే... కృష్ణాజిల్లాలో గోరంట్లకు తెస్తా.



.... ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి సునీతమ్మ హామీ.

గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోయ సునీతమ్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వడిగేపల్లి, రెడ్డి చెరువు పల్లి, బూదిలి, నార్సంపల్లి పంచాయతీల్లో విస్తృతంగా పర్యటన చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పెనుగొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నరసింహులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు దస్తగిరి రాగిమాకులపల్లి నరసింహులు రఘునాథ్ నాగరాజు మాదన్న తదితరులు పాల్గొన్నారు


మియాపూర్ భూములు కొల్లగొట్టేందుకు కేసీఆర్, బంధువుల యత్నం

హైదరాబాద్: మియాపూర్ భూములను కొల్లగొట్టేందుకు మాజీ సీఎం కేసీఆర్ ఆయన బంధువులు అనేక రకాలుగా ప్రయత్నించారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

మియాపూర్‌లోని 550 ఎకరాలు ప్రభుత్వానివే

“మియాపూర్‌లోని 550 ఎకరాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ భూమిని కాపాడేందుకు గతంలో కేసీఆర్ సర్కార్ ప్రయత్నం చేయలేదు. మియాపూర్ భూములను కొట్టేసేందుకు గోల్డ్‌స్టోన్ ప్రసాదరావు యత్నించారు. ఈ భూముల విషయంలోనే దామోదరరావుకు ఖరీదైన కారు బహుమతిగా ఇచ్చారు. కొందరు అధికారులను అడ్డంపెట్టుకుని భూములును కొట్టేయాలని చూశారు. ఈ వ్యవహారంలో కొంతమంది అధికారులు అరెస్టయ్యారు. సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించి రూ.50వేల కోట్ల ఆస్తిని కాపాడుకోగలిగాం. తీర్పు రాగానే భూములను కాపాడుకోవాలని అధికారులను ఆదేశించాం. అవసరమైతే ఆ భూములను వేలం వేసి దళిత, బహుజనుల కోసం ఖర్చు చేస్తాం. భూ కబ్జాకు యత్నిస్తే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది” అని రేవంత్ హెచ్చరించారు.

అండమాన్ సముద్రంలో అల్పపీడనం..



దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం అక్కడే స్థిరంగా కొనసాగుతోంది. ఇది రానున్న 24 గంటల్లో మరింత బలపడి సుస్పష్ట అల్పపీడన ప్రాంతంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు అమరావతి వాతావరణ కేంద్రం గురువారం ఉదయం ఒక ప్రకటన విడుదల చేసింది. వివరాల్లోకి వెళితే, అక్టోబర్ 29 ఉదయం 8:30 గంటల సమయానికి దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం నమోదైంది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఇది వాతావరణ వ్యవస్థ స్థిరంగా ఉన్నదనడానికి సంకేతమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవస్థ పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో దక్షిణ అండమాన్ సముద్రం, దానిని ఆనుకుని ఉన్న అండమాన్ డ నికోబార్ దీవుల ప్రాంతాల్లో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయని అధికారులు తెలిపారు. ఈ అల్పపీడనం కదలికలను వాతావరణ శాఖ నిశితంగా గమనిస్తోంది. దీని తదుపరి గమనం, ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామని అధికారులు పేర్కొన్నారు. కాగా, ప్రైవేటు వాతావరణ సంస్థ విండీ.కామ్ ప్రకారం.. ఈ అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారనుంది. ఇది నవంబరు మొదటి వారంలో ఏపీ తీరాన్ని తాకే అవకాశం ఉంది.

రూ.16 లక్షల లోన్ ఆశ చూపి మోసం..



తక్కువ వడ్డీకే భారీ మొత్తంలో ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయం ఇస్తామన్న మోసగాళ్ల మాటలు నమ్మి ఢిల్లీకి చెందిన ఓ వ్యాపారవేత్త రూ.1.90 లక్షలు నష్టపోయారు. తీరా మోసపోయానని గ్రహించి, పట్టువదలకుండా పోరాటం చేసి తన డబ్బును తిరిగి సాధించారు. ఈ ఘటన, ఇలాంటి ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఢిల్లీలో వ్యాపారం నడుపుతున్న పర్మిందర్ సింగ్ సిద్ధూకు 2026 జూలై 28న యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధిగా పరిచయం చేసుకున్న ఓ మహిళ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కేవలం 6.5% వడ్డీకే రూ.16 లక్షల వరకు ఓవర్‌డ్రాఫ్ట్ మంజూరు చేస్తామని ఆమె ఆశ చూపింది. అయితే, ఈ సదుపాయం పొందాలంటే సుద్ లైఫ్ (గ్రాఖణ గ్రాఅటవ) ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి ఒక జీవిత బీమా పాలసీని తప్పనిసరిగా కొనుగోలు చేయాలని షరతు విధించారు. ఈ పాలసీ కింద పదేళ్లపాటు ఏటా రూ.1.90 లక్షలు ప్రీమియం చెల్లించాలని వివరించారు. ఈ ఆఫర్‌ను నిజమని నమ్మిన సిద్ధూ, జులై 30న తన క్రెడిట్ కార్డు ద్వారా రూ.1.90 లక్షల మొదటి సంవత్సరం ప్రీమియం చెల్లించారు. ఆ తర్వాత కూడా కొందరు ఆయనకు ఫోన్ చేసి, కొన్ని డాక్యుమెంట్లు అడుగుతూ, 20 రోజుల్లో ఓవర్‌డ్రాఫ్ట్ మంజూరవుతుందని హామీ ఇచ్చారు. వాట్సాప్‌లో వడ్డీ రేటు, ఇతర ప్రక్రియల గురించి కూడా చర్చించారు. కానీ, గడువు ముగిసినా ఓవర్‌డ్రాఫ్ట్ రాకపోవడంతో పాటు ఆ ఫోన్ నంబర్లు పనిచేయడం మానేశాయి. దీంతో తాను మోసపోయానని సిద్ధూ గ్రహించారు. వెంటనే ఆయన యాక్సిస్ బ్యాంక్‌ను, సుద్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీని సంప్రదించగా, ‘ఫ్రీ-లుక్ పీరియడ్’ ముగిసిపోయిందన్న కారణంతో రిఫండ్ ఇచ్చేందుకు బీమా సంస్థ మొదట నిరాకరించింది. దీంతో సిద్ధూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) వారి ‘బీమా భరోసా’ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. అక్కడ కూడా ఆలస్యం కావడంతో రెండోసారి ఫిర్యాదును ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. ఆయన పట్టుదల ఫలించి, చివరికి పూర్తి మొత్తం రూ.1.90 లక్షలు ఆయనకు రిఫండ్‌గా లభించింది. ఈ అనుభవం తర్వాత సిద్ధూ ఇతరులను హెచ్చరించారు. ఇలాంటి ఆఫర్లు వచ్చినప్పుడు నేరుగా బ్యాంకు శాఖలకు వెళ్లి నిర్ధారించుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఓటీపీ లేదా ఇతర సున్నితమైన సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. ఈ ఘటనపై యాక్సిస్ బ్యాంక్ నుంచి స్పందన రావాల్సి ఉంది.

భాగ్యనగరానికి తాగునీటి గండం



హైదరాబాద్ నగరానికి 8 నెలల పాటు తీవ్ర నీటి కష్టాలు తప్పవని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. మంజీరా, సింగూరు జలాశయాలు అడుగంటిపోవడంతో సుమారు రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల (వీ+ణ) నీటి కొరత ఏర్పడనుందని ఆయన తెలిపారు. ఈ ప్రభావం వచ్చే ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుందని హెచ్చరించారు. ప్రాజెక్టులలో నీటి మట్టాలు పడిపోవడం, భూగర్భ జలాలు తగ్గడంతో సమస్య తీవ్రంగా మారిందని అశోక్ రెడ్డి వివరించారు. ఈ కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి నుంచి 100 వీ+ణ, కృష్ణా నది నుంచి 10-15 వీ+ణ, ఉస్మాన్‌సాగర్ నుంచి మరో 5 వీ+ణ నీటిని నగరానికి తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ చర్యల ద్వారా 60 శాతం కొరతను భర్తీ చేయగలిగినా, మరో 20 నుంచి 40 శాతం నీటి ఎద్దడి కొనసాగుతుందని ఆయన అంగీకరించారు. ఈ నీటి సంక్షోభం ప్రభావం నగరంలోని ఏడు నియోజకవర్గాలపై అధికంగా ఉంటుందని అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా శేరిలింగంపల్లిలో 80 శాతం వరకు నీటి సమస్య ఉండొచ్చని అంచనా వేశారు. అలాగే పటాన్‌చెరు నుంచి నార్సింగి వరకు ఉన్న ప్రాంతాల్లో సుమారు 3 లక్షల కనెక్షన్లకు నీటి సరఫరాలో ఇబ్బందులు తప్పవని తెలిపారు. దీంతో రాబోయే రోజుల్లో నగరవాసులు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881